క్లుప్తంగా

అప్పన్నకు విశేషంగా తిరువీధి



తిరువీధి నిర్వహిస్తున్న అర్చకుడు, సిబ్బంది

సింహాచలం: మాస జయంతిని పురస్కరించుకుని శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం తిరువీధి ఘనంగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామిని, శ్రీదేవి, భూదేవిలను పల్లకిలో అధిష్టింపజేసి, సాయంత్రం సింహగిరి మాడ వీధిలో తిరువీధి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

మరుగుదొడ్లు ప్రారంభం



మరుగుదొడ్ల సముదాయం ప్రారంభిస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి

సింహాచలం: సింహగిరి బస్టాండ్‌లో కొత్తగా నిర్మించిన మరుగుదొడ్ల సముదాయాన్ని ఆదివారం సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ప్రారంభించారు. రూ.30 లక్షలతో పురుషులకు ఆరు, స్త్రీలకు పన్నెండు మరుగుదొడ్లను ఇటీవల దేవస్థానం నిర్మించింది. దేవస్థానం ఏఈ బాబ్జి, ట్రస్ట్‌బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

డోలు విద్వాంసుడు అసిరయ్య మృతి



సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం ఆస్థాన డోలు విద్వాంసుడు ఇనపకుర్తి అసిరయ్య(53) ఆదివారం మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కంచి కామకోటి పీఠ ఆస్థాన విద్వాంసుడిగా కూడా అసిరయ్య గతంలో సేవలందించారు. డోలు వాయిద్యంలో డిప్లమో పొందిన అసిరయ్య ఆల్‌ఇండియా రేడియోలో ఏ గ్రేడ్ ఆర్టిస్టుగా కూడా ఎంపికయ్యారు. టీవీ ఆర్టిస్టుగా కూడా రాణించారు. అసిరయ్య మృతి పట్ల దేవస్థానం ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

కల్యాణకాంతులు..!

- ప్రజలకు అవసరమయ్యే కల్యాణ మండపాలపై ప్రత్యేక దృష్టి
- చీమలాపల్లి వద్ద రూ.2 కోట్ల నిధులతో శరవేగంగా కన్వెన్షన్ నిర్మాణం
- వేపగుంటలో రూ.88 లక్షల అదనపు నిధులతో కాపు కల్యాణ మండపం ముస్తాబు
- చినముషిడివాడలో రూ.5.14 కోట్లతో వీఎంఆర్‌డీఏ కల్యాణ మండపం సిద్ధం



చినముషిడివాడలో వీఎంఆర్‌డీఏ నిర్మించిన ఏసీ కల్యాణ మండపం



95వ వార్డు వేపగుంట సమీప చీమలాపల్లిలో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఏసీ కన్వెన్షన్



వేపగుంట సమీపంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపం(వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే దీన్ని రూ.88 లక్షలతో పూర్తి చేశారు)

పెందుర్తి: నగర శివారు పెందుర్తి ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న అధికారులు, చిన్న, పెద్దా పరిశ్రమల యజమానులు విలీన ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మధ్య తరగతి ప్రజలు కూడా ఆర్థికంగా కాస్త మెరుగుపడుతుండడంతో పెళ్లిళ్లు, ఇతరాత్ర శుభకార్యాలు కాస్త ఘనంగా చేసేందుకు ప్రణాళిక వేసుకుంటున్నారు. అయితే ఆ హంగులకు తగ్గ ప్రభుత్వానికి చెందిన ఫంక్షన్ హాళ్లు పట్టణంలో ఇప్పటి వరకు ఒక్కటీ లేదు. ఈ క్రమంలో అన్ని సౌకర్యాలతో కూడిన కల్యాణ మండపాలు ఉంటే మంచిదని విలీన ప్రాంతవాసులు భావిస్తున్న తరుణంలో ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసింది. జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి సమీపంలో రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి ఎంపీ నిధులు రూ.2 కోట్లతో ఏసీ కన్వెన్షన్ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఇదే ప్రాంతంలో టీడీపీ హయంలో నిర్లక్ష్యానికి గురైన శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.88 లక్షల ప్రత్యేక నిధులు విడుదలు చేసి సుందరంగా ముస్తాబు చేసింది. చినముషిడివాడలో రూ.5.14 కోట్ల వీఎంఆర్‌డీఏ నిధులతో నిర్మించిన విశాలమైన కల్యాణ మండపం అందుబాటులో ఉంది.



భారీ స్థాయిలో ఏసీ కన్వెన్షన్

చీమలాపల్లి వద్ద రూ.2 కోట్లతో అత్యున్నత ప్రమాణాలతో కల్యాణ మండపం నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి చేతుల మీదుగా 2021లో శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం ఆయా పనులు చురుగ్గా సాగుతున్నాయి. దాదాపు 40 శాతం పనులు పూర్తయ్యాయి. వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ కన్వెన్షన్ ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

- వేపగుంట సమీపంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపాన్ని టీడీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. తూతూ మంత్రంగా భవనాన్ని నిర్మించి మధ్యలోనే విడిచిపెట్టింది. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే కల్యాణ మండపం తుది మెరుగుల కోసం రూ.88 లక్షలు విడుదల చేసింది. ప్రస్తుతం కల్యాణ మండపం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.
- చినముషిడివాడ సమీపంలో కల్యాణ మండపం నిర్మాణం కోసం వీఎంఆర్‌డీఏ దాదాపు 2 ఎకరాల స్థలం సమీకరించింది. ఆ స్థలంలో దాదాపు 1.32 ఎకరాల విస్తీర్ణంలో రూ.5.14 కోట్లతో భవనం నిర్మాణం పూర్తి చేసింది.

త్వరలోనే అందుబాటులోకి..



రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఎంపీ నిధులతో చీమలాపల్లిలో జరుగుతున్న కన్వెన్షన్ నిర్మాణం చురుగ్గా సాగుతుంది. రానున్న కొద్ది నెలల్లో దీన్ని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ప్రజా అవసరాల కోసం ఇతర ప్రాంతాల్లో కూడా ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జీవీఎంసీ అధికారుల సహకారంతో కల్యాణ మండపాల నిర్మాణం/అభివృద్ధిపై దృష్టి సారించాం. ప్రజలకు తగిన వసతుల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది.

– ముమ్మన దేముడు, కార్పొరేటర్, 95వ వార్డు

సింహగిరికి పోటెత్తిన భక్తులు

సింహాచలం: సింహగిరికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో సింహగిరి కిటకిటలాడింది. శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో దర్శన క్యూలన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రసాద విక్రయశాల వద్ద రద్దీ నెలకుంది. అలాగే సింహగిరిపై ఉన్న త్రిపురాంతక స్వామి, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాలకు కూడా భక్తులు పోటెత్తారు.



సింహగిరిపై క్యూల్లో బారులు తీరిన భక్తులు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

పెందుర్తి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెందుర్తిలో ఆదివారం ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఆడారి రమేష్‌నాయుడు, గొంప గోవిందరాజు, జగతా శ్రీనివాస్, లంకరాజు రామారావు, వినికోట రాము, షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

అత్యున్నతం.. భారత రాజ్యాంగం

- హైకోర్టు మాజీ న్యాయమూర్తి డీవీఎస్ఎస్ సోమయాజులు
- ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

సబ్బవరం: భారత రాజ్యాంగం దేశాన్ని నడిపిస్తున్న అన్ని వ్యవస్థల కంటే అత్యున్నతమైనదని హైకోర్టు మాజీ న్యాయమూర్తి డీవీఎస్ఎస్ సోమయాజులు అన్నారు. సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ వీసీ ఆచార్య డాక్టర్ డి.సూర్యప్రకాశరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా మనకు ఎన్నో హక్కులు సంక్రమించాయన్నారు. గోవా అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య డాక్టర్ ఆర్.వెంకటరావు మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని తయారు చేయడంలో చేసిన కృషిని అభినందనీయమన్నారు. అనంతరం అతిథులకు వీసీ జ్ఞాపికలు అందజేసి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎన్ఎల్‌యూ వ్యవస్థాపక వీసీ ఆచార్య డాక్టర్ ఎ.లక్ష్మీపతి, వర్సిటీ రిజిస్ట్రార్ జోగినాయుడు, అధ్యాపకులు ఆచార్య నాగేశ్వరరావు, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ బీబీఎస్ సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాచలం: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సింహగిరి మాడ వీధిలో దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఉద్యోగులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్‌రాజ్, దొడ్డి రమణ, ముదుండి రాజేశ్వరి, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈ హరి, తదితరులు పాల్గొన్నారు.



లా వర్సిటీలో మాట్లాడుతున్న హైకోర్టు మాజీ న్యాయమూర్తి డీవీఎస్ఎస్ సోమయాజులు

పెందుర్తి: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్ ముమ్మన దేముడు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్తపల్లి అప్పలరాజు, సదాశివుని రవితేజ, కంచిబోయిన సంతోష్, బొడ్డు దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు. దళిత సంఘాల ప్రతినిధులు డుంబారి రామారావు, ముచ్చల వెంకటరమణ, కాకర నూకరాజు, మంతెన అప్పారావు, జె.శ్రీను, ఎం.కుమార్ తదితరులు డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.



పెందుర్తిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు



సింహగిరిపై ట్రస్ట్‌బోర్డు సభ్యులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి

పరవాడ: స్థానిక బాలికల వసతి గృహంలో 30 మంది విద్యార్థులకు పరవాడ ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి పదో తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్థానిక రియా ఫౌండేషన్, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ స్టడీ మెటీరియల్‌ను సమకూర్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, ఉప సర్పంచ్ బండారు రామారావు, హాస్టల్ వార్డెన్ పి.సుజాత, ఫౌండేషన్ ప్రతినిధులు లోకేష్, రాజు పాల్గొన్నారు.

పరవాడ: స్థానిక జెడ్పీ బాలుర పాఠశాలలో అంబేడ్కర్ చిత్ర పటానికి పరవాడ ఎంఈవో దివాకరరావు, పాఠశాల హెచ్ఎం బి.అప్పలనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పరవాడ బాలికల వసతి గృహంలో స్టడీ మెటీరియల్ అందిస్తున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి

ముగిసిన స్వాభిమాన ఉత్సవాలు

కొమ్మాది: రుషికొండలోని గిరిజన సాంస్కృతిక పరిశోధనా శిక్షణా మిషన్ భవన్‌లో నిర్వహిస్తున్న గిరిజన స్వాభిమాన ఉత్సవాలు (జన జాతీయ గౌరవ్ దివస్) ఆదివారం ఘనంగా ముగిశాయి. రాష్ట్రం వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన గిరిజన కళాకారుల తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముగింపు సందర్భంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్,ఆర్చరీ, జవెలన్ త్రో, చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాసాల్లో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మిషన్ డైరెక్టర్ రవీంద్రబాబు, కల్నల్ వి.రాములు బహుమతులు అందజేశారు. గిరిజన స్వతంత్ర వీరుడు గామ్ గంటం దొర, వీరయ్య దొర గౌరవార్థం ప్రత్యేక కవర్లను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చినబాబు పాల్గొన్నారు.

జూకు కార్తీక శోభ

ఆరిలోవ: ఇందిరా గాంధీ జూ పార్కులో ఆదివారం సందడి నెలకొంది. కార్తీక మాసం రెండో ఆదివారం కావడంతో ఆరు వేలకు పైగా జూను సందర్శించారు. పిల్లలు, పెద్దలు, పలు పాఠశాలల విద్యార్థులతో వన్యప్రాణుల ఎన్‌క్లోజర్ల వద్ద గుంపులుగా కనిపించారు. ఏనుగులు, కోతులు, మొసళ్లు, పాములు, చింపాంజీలు, పులులు, సింహాలు, అడవి కుక్కలు, హైనాలు, నెమళ్లు, నిప్పుకోళ్లు, ఈములు సందర్శకులను అలరించాయి. మేటింగ్ కోసం ఎన్‌క్లోజర్‌లో విడిచిపెట్టిన జత సింహాలు హుషారుగా ఒక దాని వెంట మరొకటి పరుగెడుతూ సందర్శకులను కనువిందు చేశాయి. నీటి ఏనుగులు వాటి కొలనులో ఆడుకుంటూ అలరించాయి. ఇటీవల ఏర్పాటు చేసిన ఆట పరికరాలు వద్ద పిల్లలు ఎక్కువ సేపు ఆడుకుంటూ గడిపారు. జూను ఆదివారం 6,354 మంది సందర్శించారని, వారి ద్వారా రూ.5.30లక్షల ఆదాయం లభించినట్లు క్యూరేటర్ నందనీ సలారియా తెలిపారు. కంబాలకొండ ఎకో టూరిజం పార్కును 550 మంది సందర్శించగా.. రూ.35,000 ఆదాయం లభించిందని సిబ్బంది వెల్లడించారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

పెందుర్తి: చినముషిడివాడ సమీప శ్రమశక్తినగర్‌లోని పంచముఖ గాయత్రిమాత ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు. సాయంత్రం శతసహస్ర దీపాలంకరణ జరిపారు. గాయత్రి హోమం, పూర్ణాహుతి చేశారు. రాత్రికి జ్వాలా తోరణం వెలిగించారు. కృష్ణానగర్‌లో దుర్గామల్లేశ్వరస్వామి సహిత అయ్యప్పస్వామి ఆలయంలో సాయంత్రం జ్వాలా తోరణం శాస్త్రోక్తంగా వెలిగించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కంచిపాటి విశ్వనాథనాయుడు దంపతులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జ్వాలాతోరణం

సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు సింహపురి కాలనీలోని శివాలయం వద్ద ఆదివారం రాత్రి జ్వాలా తోరణం కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. భక్తులు, కాలనీ నివాసితులు తొలుత ఆకాశ దీపోత్సవం నిర్వహించిన అనంతరం శివపార్వతుల ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించారు. అనంతరం జ్వాలాతోరణ నిర్వహించారు.

సింహాచలం: సింహగిరి క్షేత్ర పాలకుడు త్రిపురాంతకస్వామి ఆలయం, విజినిగిరిపాలెంలో ఉన్న ఉమా చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం, పాత గోశాలలోని పునరావాసుల లేఅవుట్‌లో ఆదివారం రాత్రి జ్వాలాతోరణం నిర్వహించారు. ధ్వజ స్తంభాల వద్ద దీపారాధన చేశారు.

ఘనంగా 20 లక్షల దీపార్చన

సబ్బవరం: ఆరిపాక శివారు పెదయాతపాలెంలోని గౌరీపరమేశ్వర్ల సహిత ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం వద్ద ఆదివారం రాత్రి 20 లక్షల దీపార్చనను ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శరగడం శంకరరావు ఆధ్వర్యంలో.. భీమిలి సేవా ఆశ్రమం సద్గురు సాయిరాం స్వామి పర్యవేక్షణలో దీపార్చన చేశారు. ముందుగా స్వామివారిని ఊరేగించారు. అనంతరం జ్వాలాతోరణం, సప్తాహం, గణపతి పూజ నిర్వహించి స్వామివారు దీపార్చన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు వందలాదిగా తరలివచ్చి దీపార్చనలో పాల్గొన్నారు.



కృష్ణానగర్ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో జ్వాలా తోరణం వెలిగిస్తున్న విశ్వనాథనాయుడు



సింహపురి కాలనీలోని శివాలయం వద్ద జ్వాలాతోరణం నిర్వహిస్తున్న భక్తులు



విజినిగిరిపాలెంలో...



జ్వాలా తోరణం నిర్వహిస్తున్న దృశ్యం



20 లక్షల దీపార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

షాపింగ్‌మాల్‌లో భారీ అగ్ని ప్రమాదం

- రూ.5 కోట్లకు పైగా నష్టం?
- తగరపువలస జశ్వంత్ రెడీమేడ్స్ షాపులో ఘటన

తగరపువలస: తగరపువలస మెయిన్‌రోడ్డులోని మూడు అంతస్తుల్లో ఉన్న జశ్వంత్ రెడీమేడ్స్ షాపింగ్‌మాల్ ఆదివారం అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో రూ.5 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు సమాచారం. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లలో దుస్తులు, సెకండ్ ఫ్లోర్‌లో యజమాని కటకం సునీత కుటుంబం నివాసం ఉంటోంది. రాత్రి 8.15 గంటలకు షాపింగ్‌మాల్ నుంచి దట్టమైన పొగలు రావడంతో గుర్తించిన స్థానికులు, బాధితులు.. భీమిలి పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. పౌర్ణమి కావడంతో కార్మికవాడలోని పాత ఇంటి వద్ద పూజల కోసం ఆమె కుటుంబ సభ్యులంతా వెళ్లారు. దీంతో సాయంత్రం ఆరు గంటలకే షాపింగ్‌మాల్‌ను మూసివేసినట్టు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. రాత్రి 9.30 వరకు షాపింగ్‌మాల్ నుంచి దట్టమైన పొగ వస్తుండటంతో తగరపువలస, చిట్టివలస ప్రాంతాలను కమ్మేశాయి. తర్వాత మంటలు ఎగసి పడుతుంటడంతో ఏమి జరుగుతుందోనని చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మూడు ఫ్లోర్లలో వ్యాపించిన మంటలు పక్కనే ఉన్న చిట్టివలస లేబర్ యూనియన్ కార్యాలయంతో పాటు కింద ఉన్న మరో రెడీమేడ్ దుస్తుల దుకాణానికి అంటుకున్నాయి. మూడో ఫ్లోర్లలో రెండు గ్యాస్ సిలిండర్లు ఉండగా.. రాత్రి 11 గంటల సమయంలో ఒకటి పేలిందని స్థానికులు తెలిపారు. భీమిలి సీఐ డి.రమేష్, తాళ్లవలస అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి మంటలు అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అర్ధరాత్రి వరకు మంటలు అదుపులోకి రాలేదు. షాపింగ్‌మాల్‌లో కుసుమంచి ట్రేడర్స్‌కు చెందిన రూ.1.20 కోట్ల స్టాక్‌తో పాటు జశ్వంత్ షాపింగ్‌మాల్‌కు చెందిన స్టాక్, ఫర్నీచర్ కలిపి రూ.5 కోట్ల వరకు నష్టం ఉన్నట్టు అంచనా. క్రిస్మస్ కోసం స్టాక్ కూడా ఇటీవలే తీసుకొచ్చినట్లు యజమానులు తెలిపారు. కాగా షాపింగ్‌యాల్ యజమాని మల్లిబాబు మూడేళ్ల క్రితం వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. సంఘటన స్థలాన్ని డీసీపీ శ్రీనివాస్, భీమిలి తహసీల్దార్ రమేష్, వైఎస్సార్ సీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ తదితరులు పరిశీలించారు.



కీ॥శే॥ శ్రీ కంచిపాటి రాము
మెమోరియల్ కప్
క్రికెట్ టోర్నమెంట్
నిస్వార్థ ప్రజా నాయకుడు
గౌ॥ శ్రీ కంచిపాటి కాశీ విశ్వనాధ నాయుడు గారు
(మాజీ జెడ్.పి.టి.సి. - పెందుర్తి)
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు...
మరియు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు
Virat Elevens



కీ॥శే॥ శ్రీ కంచిపాటి రాము
మెమోరియల్ కప్
క్రికెట్ టోర్నమెంట్
స్నేహశీలి, నిగర్వి, నిరాడంబరులు
గౌ॥ శ్రీ కంచిపాటి కాశీ విశ్వనాధ నాయుడు గారు
(మాజీ జెడ్.పి.టి.సి. - పెందుర్తి)
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు
మరియు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు.
Somi Elevens



కీ॥శే॥ శ్రీ కంచిపాటి రాము
మెమోరియల్ కప్
క్రికెట్ టోర్నమెంట్
అందరినీ ఆప్యాయంగా ఆదరించే ఆదర్శ ప్రజానాయకులు,
సేవాతత్పరులు, క్రీడలను ప్రోత్సహించే మా అభిమాన నాయకుడు
గౌ॥ శ్రీ కంచిపాటి కాశీ విశ్వనాధ నాయుడు గారు
(మాజీ జెడ్.పి.టి.సి. - పెందుర్తి)
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు
తెలియజేస్తు... వారికి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు...
Bharat Blaster


కీ॥శే॥ శ్రీ కంచిపాటి రాము
మెమోరియల్ కప్
క్రికెట్ టోర్నమెంట్
స్నేహశీలి, నిగర్వి, నిరాడంబరులు
గౌ॥ శ్రీ కంచిపాటి కాశీ విశ్వనాధ నాయుడు గారు
(మాజీ జెడ్.పి.టి.సి. - పెందుర్తి)
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు
తెలియజేస్తు... వారికి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు...
Chandu Elevens


కీ॥శే॥ శ్రీ కంచిపాటి రాము
మెమోరియల్ కప్
క్రికెట్ టోర్నమెంట్
క్రీడారంగాన్ని ప్రోత్సహించే మా నాయకులు, నిస్వార్థపరుడు,
అందరినీ ఆప్యాయంగా ఆదరించే
గౌ॥ శ్రీ కంచిపాటి కాశీ విశ్వనాధ నాయుడు గారు
(మాజీ జెడ్.పి.టి.సి. - పెందుర్తి)
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు..
మరియు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు..
RP
Senior Boys
A Team


కీ॥శే॥ శ్రీ కంచిపాటి రాము
మెమోరియల్ కప్
క్రికెట్ టోర్నమెంట్
నిగర్వి, నిరాడంబరులు, స్నేహశీలి, సేవా తత్పరులు
గౌ॥ శ్రీ కంచిపాటి కాశీ విశ్వనాధ నాయుడు గారు
(మాజీ జెడ్.పి.టి.సి. - పెందుర్తి)
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు..
తెలియజేస్తు... వారికి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు...
RP
Junior Boys
B Team


కీ॥శే॥ శ్రీ కంచిపాటి రాము
మెమోరియల్ కప్
క్రికెట్ టోర్నమెంట్
మా ప్రియతమ నాయకుడు,
సేవాతత్పరులు, అందరినీ అభిమానించే ఆదర్శనాయకులు
గౌ॥ శ్రీ కంచిపాటి కాశీ విశ్వనాధ నాయుడు గారు
(మాజీ జెడ్.పి.టి.సి. - పెందుర్తి)
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు..
మరియు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు
Satya
Strikers


కీ॥శే॥ శ్రీ కంచిపాటి రాము
మెమోరియల్ కప్
క్రికెట్ టోర్నమెంట్
నిరాడంబరులు, క్రీడారంగాన్ని ప్రోత్సహించే నాయకులు
గౌ॥ శ్రీ కంచిపాటి కాశీ విశ్వనాధ నాయుడు గారు
(మాజీ జెడ్.పి.టి.సి. - పెందుర్తి)
విచ్చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక
స్వాగత సుమాంజలులు
తెలియజేస్తు...
వారికి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు...
Pydi
Wariers